






# బాపట్లలో క్రీడా స్టేడియం

- ఇరవై ఎకరాల భూమి కోసం అధికారుల అన్వేషణ
- కేంద్ర నిధులతో నిర్మాణం

**బాపట్ల-నవభూమి:** క్రీడలకు సంబంధించి మౌలిక వసతుల అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. జిల్లా కేంద్రం బాపట్లలో అవుట్‌డోర్ మైదానం నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఇరవై ఎకరాల భూమిని సేకరించటానికి అధికారులు అన్వేషిస్తున్నారు. కేంద్ర నిధులతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. దీని నిర్మాణం పూర్తయితే క్రీడాకారులు సాధన చేయటానికి మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయి. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణకు అవకాశం ఏర్పడుతుంది.

జిల్లాలో 16లక్షల మంది జనాభా ఉన్నారు. అవుట్‌డోర్ పెద్ద క్రీడా మైదానం ఒక్కటీ లేదు. అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలం రావినూతలలో ప్రైవేటు క్రికెట్ మైదానం ఉంది. జిల్లా కేంద్రం బాపట్లలో ఆర్ట్స్, సైన్స్ కళాశాల, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాలలో క్రీడా మైదానాలు ఉన్నాయి. పురపాలక ఉన్నత పాఠశాలలో క్రీడా మైదానం చాలా చిన్నది. చీరాలలో ఎన్‌ఆర్‌పీఎం ఉన్నత పాఠశాల, మహిళా డిగ్రీ కళాశాలలో మైదానాలు ఉన్నాయి. బాపట్ల, చీరాలలో మినీ ఇండోర్ స్టేడియాలు ఉన్నాయి. రాష్ట్రస్థాయి అవుట్‌డోర్ గేమ్స్ నిర్వహణకు సరైన మైదానాలు లేవు. పాఠశాలలు, కళాశాలల స్థాయిలో కొన్ని క్రీడలకు మాత్రమే పోటీలు నిర్వహిస్తున్నారు. జాతీయస్థాయి క్రీడాకారుల సాధనకు సరైన జిమ్‌లు అందుబాటులో లేవు. బాపట్ల మినీ ఇండోర్ స్టేడియంలో మౌలిక వసతుల కల్పనలో గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఇండోర్ స్టేడియాలను ప్రైవేటు సంస్థలకు లీజుకు ఇవ్వాలని చూసింది. పురపాలక ఉన్నత పాఠశాలలో రూ.రెండు కోట్లతో నిర్మించనున్న ఈతకొలను పనులు రద్దు చేసింది.

# మహిళ దారుణ హత్య

**అనంతపురం-నవభూమిబ్యూరో** నగరంలో మూడో పట్టణ పోలీసుస్టేషన్ పరిధి ఎర్రనేల కొట్టాలలో ఒంటరి మహిళను గుర్తుతెలియని దుండగులు హత్య చేశారు.

శెట్టూరు మండలం కరిడిపల్లికి చెందిన నాగమ్మ(52) ఎర్రనేల కొట్టాలలో రామకృష్ణకు చెందిన ఇంట్లో పై అంతస్తులో ఓ గదిలో నివశిస్తోంది. ఈమె సైఫుల్లా వంతెన సమీపాన లక్ష్మీ ఇడ్లీ సెంటర్‌లో పనిచేస్తోంది. ఉదయం ఐదున్నర గంటలకు హొటల్‌కు వెళ్లి, తిరిగి మధ్యాహ్నం పన్నెండు గంటలకు గదికి వచ్చేది. ఆదివారం ఎంతసేపటికీ రాకపోవడంతో.. హొటల్ యజమాని సురేంద్రబాబు ఇంటి యజమానికి ఫోన్ చేశాడు. ఆయన మేడపైకి వెళ్లి తలుపులు మూసి ఉండటం గమనించారు. పిలిచినా పలకకపోవడంతో తలుపులు తెరిచి చూడగా నాగమ్మ మంచంపై నిర్జీవంగా పడి ఉండటం చూసి త్రీటౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహం ముఖంపైన, మంచంపైన పలుచోట్ల కారంపొడి చల్లిన ఆనవాళ్లు ఉన్నాయి. ఎస్పీ జగదీశ్, అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు, త్రీటౌన్ సీఐ శాంతిలాల్, ఫోర్త్ టౌన్ సీఐ సాయినాథ్‌లతో కలిసి ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఇంటి యజమానిని పలు వివరాలు ఆరా తీశారు. జాగిలంతో పరిసరాలను పరిశీలించి, క్లూస్ టీంతో ఆధారాలను సేకరించారు.

# ధర్మవరంలో జగన్‌ను అడుగు పెట్టనివ్వం

- మంత్రి సత్యకుమార్ యాదవ్



**ముదిగుబ్బ-నవభూమి:** దోపిడీ దారుడైన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని పరామర్శించేందుకు వస్తానంటున్న మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ధర్మవరం గడ్డపై అడుగు పెట్టనిచ్చే ప్రసక్తే లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బలో ఆదివారం నిర్వహించిన పల్లె పండుగ వారోత్సవాల సభలో మంత్రి మాట్లాడారు. 'ఇటీవల మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి జనంపైకి కారు పోనిస్తే.. కోపం వచ్చి ప్రజలు కొట్టారు. ఆయన్ను పరామర్శించేందుకు జగన్ సిద్ధపడ్డారంట.

పులివెందులకు కూతవేటు దూరంలో ఉన్న ముదిగుబ్బ ప్రజలు పడే ఇబ్బందుల్ని ఏనాడూ మాజీ సీఎం పట్టించుకోలేదు. కబ్జాకోరు, దౌర్జన్యాలకు పాల్పడే నాయకుడిని పరామర్శించేందుకు వస్తానంటే.. ధర్మవరం గడ్డపై అడుగు పెట్టనిచ్చే ప్రసక్తే లేదు' అని పేర్కొన్నారు. సీఎం అవ్వకముందు హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో, ముఖ్యమంత్రి అయ్యాక తాడేపల్లి ప్యాలెస్‌లో, ఓడిన తర్వాత బెంగళూరు ప్యాలెస్‌కు పారిపోయారని ఎద్దేవా చేశారు.



# అంత్యక్రియల సహాయార్థం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు సహాయం




**ఎటపాక నవభూమి న్యూస్** : ఎటపాక మండలం రాంగోపాలపురం గ్రామంలో సవలం లక్ష్మయ్య అనారోగ్య కారణంగా మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న జమాల్ ఖాన్ తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం 5000 వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరస్వామి, ఏడుకొండలు, కణితి మధు , వెంకన్న , శ్రీను నరసయ్య , వెంకటేష్ , జెకె సిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక ప్రాణం తీసిన.. ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించండి

### నెల్లూరుజిల్లా నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్ భాషా డిమాండ్




**నెల్లూరు,అక్టోబర్ 20,(నవభూమి)::**వైయస్సార్ జిల్లాలో బద్వేల్ సమీపంలోని ఇంటర్మీడియట్ చదువుతున్న ఓ బాలికను మాయమాటలు చెప్పి, అడవి ప్రాంతంలో తీసుకుని వెళ్లి,అత్యాచారానికి పాల్పడి ఆ బాలికపై పెట్రోల్ పోసి ఇప్పంటించిన బాలిక ప్రాణం తీసిన ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలని నెల్లూరు జిల్లా నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్ భాషా డిమాండ్ చేశారు.నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఆయన విలేకరుల సమావేశంలో ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికను బయటికి రావాలని ప్రేమోన్మాది వేధించేవాడని,బయటికి రాకపోతే ఆత్మహత్య చేసుకొని చనిపోతానని ప్రేమోన్మాది ఆ బాలికలను బెదిరించడంతో చేసేది ఏమీ లేక ప్రేమోన్మాది వెంట ఆ బాలిక వెళ్లడం జరిగిందన్నారు.ప్రేమోన్మాదిని నమ్మి వెళ్లిన బాలికను అతిదారుణంగా అత్యాచారం చేసి.. బాలిక ప్రాణాలు తీసిన ప్రేమోన్మాదిని ఎన్కౌంటర్ తో పాటు ఉరితీయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.చనిపోయిన బాలిక కుటుంబానికి కోటి రూపాయలు ఎక్సేషియా ప్రకటించి,ఆ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సంక్షేమ సంఘం నగర యూత్ ప్రెసిడెంట్ షేక్ లతీఫ్, జిల్లా యువత ప్రధాన కార్యదర్శి షేక్ అల్తాఫ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు హుస్సేన్ సాహెబ్,ఎస్ ఎన్ భాష, షేక్ సంధాని, షేక్ జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# 22 నుంచి మొబైల్ ఆధార్ క్యాంపులు



**మాడుగుల అక్టోబర్ నవభూమి** మండలం లోని వివిధ గ్రామాల లో మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహించ నున్నట్లు ఎంపిడిఓ కె.అప్పారావు ఆదివారం తెలిపారు.ఈ నెల 22 న ఎమ్.కోటపాడు , ఒమ్మలి, జాపంపల్లి,మాడుగుల , ఈ నెల 23న జి.అగ్రహారం , జేడీ పేట , శంకరం గ్రామాల్లో , ఈ నెల 24 న సత్యవరం , అవురువాడ , వీ జె పురం , తాటిపర్తి గ్రామాల్లో , 25 న ముకుంద పురం , పొంగలిపాక ,వీ జె పురం , సాగరం గ్రామాల్లో ఈ మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు.కావున ప్రతి ఒక్కరు మొబైల్ ఆధార్ సేవలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

### ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆపన్న హస్తం అందిస్తున్న

# దయా హృదయుడు డాక్టర్ సుందర్ ప్రసాద్

- విలీన మండలాల నుంచి దూరంగా వెళ్లిన ఆగని సేవలు





**కూనవరం నవభూమి న్యూస్** : డాక్టర్ సుందర్ ప్రసాద్ వి ఆర్ పురం ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ గా ఎన్నో సేవలు అందించారు. అడవిలో నివసించే నిరుపేద కొండరెడ్ల దగ్గరకు వెళ్లి పలుమార్లు మెడికల్ క్యాంపులు పెట్టి వైద్యం అందించిన ఘనత ఆయనకే సొంతం. ఒక వైద్య వృత్తే కాదు ఎదుటి వారికి సహాయం చేయడంలో ఆయన ముందుంటారు. ఒకరికి కష్టం వచ్చిందంటే ఆయన మనసు కరిగిపోతుంది. విలీన మండలాల్లో ఆయన చేసిన సహాయాలు వెలకట్టలేనివి. ఎంతోమంది పేద ప్రజలకు ఆయన అండగా ఉన్నారు. ప్రస్తుతం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్యునిగా పనిచేస్తున్నారు. కూనవరం మండలం పోచవరం పంచాయతీ రామచంద్రాపురం గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి అనారోగ్యం దృష్ట్యా చనిపోతే అతనికి , అదేవిధంగా ఎటపాక మండలం నందిగామ గ్రామానికి చెందిన అలవాల చిరంజీవి అనే వ్యక్తికి కిడ్నీ సంబంధిత వ్యాధి తో భాధపడుతుండగా ఈ విషయాన్ని కూనవరం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బద్రి ద్వారా తెలుసుకున్న డాక్టర్ సుందర్ ప్రసాద్ వారి ఇరువురు కుటుంబాలకు చెరో రెండువేలు వేల రూపాయల సహాయాన్ని బద్రి ద్వారా ఆ కుటుంబాలకు అందజేశారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించే మనసున్న వ్యక్తి సుందర్ ప్రసాద్ డాక్టర్ మరెన్నో సేవలు అందించాలని తిరిగి విలీన మండలాలకి వచ్చి వైద్య సేవలు కూడా అందించాలని కూనవరం జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ బద్రి అన్నారు. కష్టకాలంలో చేయూత అందించినందుకు ఆ కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశాయి.

# సూపర్ సిక్స్ హామీల అమలే ప్రధాన లక్ష్యం

- ఆత్మకూరు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా
- ఆత్మకూరులో అత్యాధునిక వసతులతో ఎన్టీఆర్ భవన్
- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- చేజర్ల,సంగం మండలాల నాయకులతో విస్తృత సమావేశం



**నెల్లూరు,అక్టోబర్ 20,(నవభూమి)::**ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేసేందుకు తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని రాష్ట్ర దేవాదాయ శాఖ,ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో చేజర్ల,సంగం మండలాల పార్టీ ముఖ్య నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన,ఆత్మకూరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు,పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో తమ పార్టీ విజయానికి కారణమైన సూపర్‌సిక్స్ హామీల అమలుకు తమ ముఖ్యమంత్రి కట్టుబడి వున్నారని,దీపావళి నుంచి ఆడపడుచులకు మహాశక్తి స్కీమ్ ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి చెప్పారు. ప్రణాళికాబద్ధంగా ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ సూపర్ సిక్స్‌ను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు.గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు,సలహాల మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని చెప్పారు.అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ కోసం కష్టపడిన ప్రతిఒక్క కార్యకర్త సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా ఐదు నియోజకవర్గాలను సభ్యత్వ నమోదుకు ముఖ్యమంత్రి ఎంపిక చేసి అబ్జర్వర్లను నియమించారని,అందులో మన ఆత్మకూరు నియోజకవర్గం ఎంపిక కావడం మనందరికి గర్వకారణంగా మంత్రి చెప్పారు. ప్రతి ఒక్క కార్యకర్త కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల పార్టీ సభ్యత్వానికి 100 రూపాయలు ఆన్లైన్ లో చెల్లించాలని చెప్పారు. సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు కూడా రూ.5 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. పార్టీలో ఏ చిన్న పదవి పొందాలన్నా సభ్యత్వం తప్పనిసరిగా ఉండాలన్నారు. అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సభ్యత్వాన్ని పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు.ఆత్మకూరు అభివృద్ధితో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.గ్రామాల్లో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో పార్టీ బలోపేతం,సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కూడా కార్యకర్తలు అందరూ భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్,స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు,మెట్టుకూరు ధనుంజయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కొత్తూరులో బిజెపి కార్యాలయం ప్రారంభించిన బిజెపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు వంశిధర్ రెడ్డి





**నెల్లూరు,అక్టోబర్ 20,(నవభూమి):**:నెల్లూరు నగరంలోని కొత్తూరు బిట్ వన్ ప్రాంతంలో నూతన భారతీయ జనతా పార్టీ కొత్తూరు మండలం కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి రాజేశ్వరి,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్,పలువురు భారత జనతా పార్టీ నాయకులు పాల్గొని.. భారతీయ జనతా పార్టీ కొత్తూరు మండలం అధ్యక్షులు సిహెచ్ వీరస్వామి,కొత్తూరు మండల కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి.. కొత్తూరు మండలం బిజెపి కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.భారతీయ జనతా పార్టీ కొత్తూరు మండలం అధ్యక్షులు సిహెచ్ వీరస్వామికు శాలువాతో ముఖ్య అతిథులు అందరూ కలసి సన్మానించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.కొత్తూరు ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్రావు,మణి,రమణయ్య, పెంచలరత్నం, కోటయ్యఆదిలక్ష్మి,భార్గవి, గాయత్రి, మౌనిక, సుజాత,కొత్తూరు మండల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి సాయి బాబా ప్రసాదంగా మాడుగుల హల్వా

**మాడుగుల అక్టోబర్ నవభూమి:**: అనకాపల్లి జిల్లా లో ఈ నెల 22 నుంచి 24 వరకు జరగనున్న పర్తి యాత్రలో మాడుగుల హల్వా ను ప్రసాదం గా భక్తులకు అందజేసేందుకు అనకాపల్లి జిల్లా తరపున మాడుగుల మాడుగుల సత్య సాయి సేవా సమితి తరుపున మాడుగుల ప్రత్యేక హల్వా ను ఆదివారం అందజేశారు.

ఈ పర్తి యాత్రలో భాగంగా దేశ విదేశాల నుంచి పుట్టపర్తి వచ్చే బాబా భక్తులకు స్వామి వారి ప్రసాదం అందజేయనున్నారు.అంతక ముందు సాయి గాయిత్రి పారాయణం నిర్వహించి , స్వామి వారి పర్తి యాత్ర విజయవంతం గా జరగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో సత్య సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే లక్ష్యం-పల్లె పండుగ

- రూ 60 లక్షలతో సిసి రోడ్లు మినీ గోకులం తాగునీటి ట్యాంక్ శంకుస్థాపన చేసిన
- ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు, అక్టోబరు 20 (నవభూమి):** రాష్ట్రంలో గత ఐదేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాల అభివృద్ధికి నేడు ఉమ్మడి ప్రభుత్వం ద్వారా అడుగులు పడ్డాయని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గోనెగండ్ల మండల పరిధిలోని గుల్ల మరుసు, పెద్ద నేలటూరు, చిన్న నేలటూరు గ్రామాల్లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలని మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తీసుకున్న నిర్ణయం ఈ ప్రగతికి అండగా పల్లెలకు పండుగ అన్నారు. పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసిందని తెలిపారు. జలజీవన్ మిషన్ కింద రూ. 96.8 లక్షలతో ట్యాంక్ నిర్మిస్తున్నామని చెప్పారు. దీని ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తామన్నారు. గత వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు గ్రామీణ ప్రాంతాలు కనీస మౌలిక సదుపాయాలుకు నోచుకోక అద్వాన పరిస్థితికి చేరుకుందన్నారు. గ్రామాల్లో తాగునీటి, విద్యుత్తు, రహదారులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితిలు ఎదుర్కొన్నారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి పనులకు పరుగులు పెట్టిస్తామంటూ తెలిపారు. పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. గుల్ల మరుసు గ్రామంలో రూ. 40 లక్షల తో (పెద్ద మరివీడు - చిన్న మరివీడు రోడ్డు నుండి అప్రోచ్ రోడ్డు) నిర్మాణ పనులు మరియు పెద్ద నేలటూరు గ్రామంలో రూ. 20 లక్షల సీసీ రోడ్డు, తాగునీటి ట్యాంక్ పనులు, మినీ గోకులాకు, చిన్న నేలటూరు లో మినీ గోకులాలకు భూమి పూజ చేశారు.ఈకార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు, మండల అయా శాఖల అధికారులు, కూటమి పార్టీ ల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## విద్యా, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారించకుంటే పోరాటాలకు

# సిద్ధం కావాలి:ఎస్టియు

**ఎమ్మిగనూరు,అక్టోబర్ 20 (నవభూమి):** ప్రస్తుత పాలక ప్రభుత్వం నాలుగు నెలలు గడచినప్పటికి విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కారం చేయడానికి చొరవ చూపడం లేదని ఉపాధ్యాయులు ఉద్యమ పోరాటాలకు సిద్ధం కావాలని యస్.టి.యు.జిల్లా అధ్యక్షుడు యస్.గోకారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు లు పిలుపు నిచ్చారు. ఈనెల 20న ఎమ్మిగనూరు నందు యస్.టి.యు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్నా విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఉపాధ్యాయులు ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు.12వ పి.ఆర్.సి. కమిషన్ వెంటనే నియమించి, 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలన్నారు. 117 జి.ఓ ని రద్దు చేయాలని, ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు 22 వేల కోట్ల రూపాయలను మంజూరు చేయాలన్నారు. 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలలో కొనసాగించాలని, ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మధ్యమంతో పాటు తెలుగును సమాంతర మాధ్యమంగా కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలను తగ్గించాలని, ఉపాధ్యాయుల కొరత లేకుండా తక్షణమే విద్యా వాలంటీర్లు నియమించాలన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపచేయాలని కోరారు. అన్ని మేనేజ్మెంట్ ల ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పాత పెన్షన్ అమలు చేయాలని కూడా కోరారు. ప్లస్ టు పాఠశాలల్లో రెగ్యులర్ ప్రాతిపదికన పదోన్నతులు చేపట్టాలన్నారు. అలాగే 1998, 2008 ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో ఎస్ టి యు నాయకులు ప్రసన్నరాజు, యల్లప్ప, ఎమ్మిగనూరు మండల అధ్యక్ష కార్యదర్శులు సురేష్, శేఖర్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, వెంకట్రాముడు, సంజీవరాయుడు, ఓబులేసు, చిన్న తిమ్మన్న, నాగమద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



## కుమ్మర శాలివాహన నూతన కమిటీ ఎన్నిక





**నెల్లూరు,అక్టోబర్ 21,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని కొత్తూరు దగ్గర ఉన్న కుమ్మర శాలివాహన సంఘం శ్రీ శాలివాహన సంక్షేమ భవనంలో కుమ్మర్ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కుమ్మర శాలివాహన సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా పత్తిపాటి లక్ష్మయ్య,ప్రధాన కార్యదర్శిగా పేలూరు సుమన్, కోశాధికారిగా అల్లూరు రఘురామయ్య లను ఏనుకున్నట్లు నూతన కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ శాలివాహన సంక్షేమ భవనాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పలు మండలాల కుమ్మర్ల శాలివాహన కులస్తులు, తదితరులు పాల్గొన్నారు

## ఏఎస్‌డిఎస్ ఆఫీసులో 22వ తారీకున జరిగే సమావేశానికి ఆదివాసీ మేధావులందరు హాజరవ్వా

### విఆర్‌పురం మండల ఆదివాసి నిరుద్యోగ యువత



**విఆర్‌పురం నవభూమి న్యూస్ :** వి ఆర్ పురం మండలం రేఖ పల్లి ఏ ఎస్ డి ఎస్ ఆఫీసు నందు ఈనెల 22 న స్పేషల్ ఏజెన్సీ డీఎస్సీ, జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, గిరిజన ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలు మేధావులు,నిరుద్యోగ యువతతో ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది.కాబట్టి ప్రతి ఒక్కరు కూడా రాజకీయాలకతీతంగా ఈ సమావేశంలో హాజరు కావాల్సిందిగా కోరుతున్నాము. సీఎం చంద్రబాబు నాయుడు అరకు బహిరంగ సభలో ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేసిన తరువాతనే ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని, ఏజెన్సీ ఏరియాలో చదువుకున్న గిరిజన యువతి యువకులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి కార్యచరణ రూపొందించి, దానికోసం ప్రతి ఒక్కరు అభిప్రాయాలు, సూచనలు తెలియజేయాలని తెలిపారు. ఆదివాసి నిరుద్యోగ యువత సోడి.చందు,పులి అశోక్, గౌతమ్, విశ్వంత్,ముత్యాలు,జయరాజు,బాబీ,దుర్గాప్రసాద్ లు తెలిపారు.

### మామిడికుదురు పల్లి పండగలో అధికారులపై

# ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

- ◆ గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించండి

**అమలాపురం .అక్టోబర్ 20(.నవభూమి ప్రతినిధి )** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం మామిడికుదురు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలోఆదివారం ఎమ్మెల్యే దేవర ప్రసాద్ పాల్గొని గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంత జరిగిన సమావేశంలో ప్రభుత్వం ఎంతో పారదర్శంగా ప్రజా సమస్యలు పరిష్కారమే పల్లెలు అభివృద్ధి ధ్యేయంగా చేపట్టిన ఈ మహాతర కార్యక్రమం లో పల్లెల అభివృద్ధికి గ్రామంలో ప్రజలందరూ పాలు పంచుకోవాలని. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వాన్ని మీరందరూ ఆశీర్వదించాలని అన్నారు. అనంతరం విద్యావంతుడు జనసేన నాయకులు మట్ట సత్యనారాయణ ఎన్నో ఏళ్ల నుంచి మామిడికుదురులో అపరిస్కృతముగా ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే దేవప్రసాద్ కి విన్నవించారు. అలాగే గవర్నమెంట్ స్థలంలో ఎస్టి కాలనీ అంగన్వాడి భవన నిర్మించారు దాని కి వెళ్లే రోడ్డు మార్గం లేకుండా ఒక అసామి కరోనా సమయంలో ఆ రోడ్డుకి వేసిన గ్రావెల్ తీసివేసి ఆక్రమించారని దానిపై ఎన్నోసార్లు పంచాయితీ .రెవెన్యూ అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని గత ఎమ్మార్వో నాగలక్ష్మి అమ్మ అది ప్రభుత్వ స్థలమేగా క్లియర్ చేసి అంగన్వాడికి దారి ఇమ్మని అప్పటి ఆర్ ఐ. వీఆర్వో. సర్వేర్ లకు ఆదేశాలు జారీ చేసిన వీరు తప్పుడు త్రోవ పట్టించారని అలాగే ఎంపీ నిధులతో అంగన్వాడీ సెంటర్ నుంచి లేఔట్ వేసిన స్థలంలో ఇంటి వరకు ఒక సీసీ రోడ్డు నిర్మించారు పేరు అంగన్వాడి ది అంగన్వాడి సెంటర్ వదిలేసి పర్మిషన్ లేని లేఔట్లకి సిసి రోడ్లు వేశారు ఎంతవరకు న్యాయం సార్ అని ఎమ్మెల్యేకి విన్నవించారు. వెంటనే వీఆర్వో గ్రామ సెక్రెటరీ లపై ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు పై అధికారులు చెప్పిన మీరు పని చేయటం లేదా ఇక్కడకు వచ్చి ఎన్ని సంవత్సరాలు అవుతుంది నిద్రపోతున్నారా మీకు తమాషాగా ఉందా వెంటనే ఆ దారి సమస్యను పరిష్కరించండి ఇకనుంచి గ్రామాల్లోకి వెళ్లి ప్రజా సమస్యల పరిష్కరించండి ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా ప్రతి సమస్య పరిష్కరించండి ఈ విషయాల్లో ఎవరిని ఉపేక్షించేది లేదని అన్నారు. త్రాగునీరు సమస్య త్వరలోనే తీరుతుందని త్రాగునీరు ట్యాంకు పూర్తవుతుందని గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాల్లో ప్రజలందరూ అభివృద్ధికి సహకరించండి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌస్ మహయుద్దీ మండల పరిషత్ అధ్యక్షులు కుసుమ వనజా కుమారి శ్రీధర్ .మార్క్ ఫ్యాడ్ డైరెక్టర్ గుండుబోగుల





నరసింహారావు( పెద్ద కాపు) టిడిపి రైతు విభాగ అధ్యక్షులు ఈలి శ్రీనివాస్. . మాజీ ఎమ్మెల్యే తనయుడు ఉండు శ్రీరామారావు వర్ధినేని పెద్ద కాపు టిడిపి మండల అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్ జనసేన నాయకులు మట్టా సత్యనారాయణ రుద్ర శ్రీనివాస్ కటకం శెట్టి రామకృష్ణ. ఇంటి బ్రదర్స్ . ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# సమగ్ర యువజన విధానం ద్వారానే యువతకు ఉపాధి

- ◆ రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ చేయాలి
- ◆ ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు
- ◆ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా మేకల బిజిలిబాబు ఏకీగ్రవంగా ఎన్నిక

**బాపట్ల-నవభూమి:** దేశవ్యాప్తంగా యువత అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమగ్ర యువజన విధానం తీసుకొచ్చి యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్ బాబు డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం డి.రాజారెడ్డి అధ్యక్షతన జరిగింది.నక్కి లెనిన్ బాబు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు హామీ అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుకరణ చేస్తూ నిరుద్యోగ దేశంగా మారుస్తున్నారని ఆరోపించారు. చదువుకున్న యువతకు ఉపాధి లేక వలస వెళుతున్న కేంద్రంలోని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు నైపుణ్యమైన శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధి కోసం ప్రభుత్వ రుణాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో మేరకు మెగా డీఎస్సీ వెంటనే విడుదల చేసి ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వెనక ఉన్న ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాల్లో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని, ఉద్యోగాలు ఉపాధి కల్పించలేని నేపక్షంలో నిరుద్యోగ భృతి నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని కోరారు.

%-% రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ చేయాలి

రాజధాని అమరావతి ప్రాంతాన్ని ఫ్రీ జోన్ చేయాలని అక్కడ భర్తీ చేసే ఉద్యోగాల్లో 26 జిల్లాల యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. రాజధాని ప్రాంతం ఫ్రీ జోన్ కావడం ద్వారా ఉద్యోగాలు అందరికీ అవకాశాలు ఉంటాయని తెలిపారు. 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ చేస్తుంటే రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వ స్పందించకపోవడం సిగ్గుచేటనే విమర్శించారు. నవంబర్ ఒకటో తేదీన అన్ని విద్యార్థి యోజన సంఘాల ఆధ్వర్యంలో విశాఖపట్నంలో రాష్ట్ర సదస్సు నిర్వహించి రాష్ట్రవ్యాప్త ఉద్యమంప్రారంభిస్తామని,కడప ఉక్కు ఫ్యాక్టరీకి నిధులు కేటాయించి ఉక్కు ఫ్యాక్టరీ ప్రారంభించాలని రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని స్వీకారం చెబుతామని తెలిపారు.సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో నూతన పరిశ్రమ ఏర్పాటు చేసి యువత ఉపాధి కల్పించాలని, కేంద్రీయ విద్యాసంస్థల ఏర్పాటు చేసి విద్యను అందుబాటులో తేవాలని, బాపట్లలో మెడికల్ కాలేజ్ ప్రారంభానికి నిధులు కేటాయించి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్‌గా మేకల బిజిలి బాబు, కో కన్వీనర్స్‌గా డి రాజారెడ్డి, తుమ్మల పూర్ణ చంద్రశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కొండల్ రెడ్డి, రాకేష్, మామిడిపత్తుల వెంకటేశ్వర్లు, ఫణి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్, ఏఐటియూసి నాయకులు మామిడిబత్తుల అశోక్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పల్లె పండుగతో గ్రామాల్లో పండగ వాతావరణం



**మాడుగుల అక్టోబర్ నవభూమి** పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలం లోని గాదిరాయి , వొమ్మాలి ,సత్యవరం , వీరనారాయణం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు.ఈ రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు నెలల్లోనే గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం తో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందని , దాని ఫలితంగా గ్రామాల్లో మౌలిక సదుపాయా లకు శ్రీకారం చుడుతున్నామని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ అభివృద్ధి కార్యక్రమా లకు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామం లోని ప్రజలు పాల్గొన్నారు.

# వ్యక్తికి బెదిరించి 39.50 లక్షలు హైవేపై దోపిడి: ఎస్సై మహమ్మద్ రఫీ



**మేదరమెట్ల, అక్టోబర్ 20 ( నవభూమి )** కొరిశపాడు జాతీయ రహదారి వద్ద శుక్రవారం అర్ధరాత్రి జరిగిన దారి దోపిడీ పై కేసు నమోదు చేసి వేగవంతంగా దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ రఫీ ఆదివారం తెలియజేశారు. గుంటూరు నుంచి స్వరూప్ అనే బంగారం వ్యాపారి బంగారం కొనుగోలు చేసేందుకు లారీలో చెన్నై వెళుతుండగా జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి గుర్తుతెలియని వ్యక్తులు లారీకి కారును అడ్డంగా ఆపి అతన్ని కారులో ఎక్కించుకొని తిమ్మన పాలెం వెళ్లిన తర్వాత అతని వద్ద ఉన్న 39.50 లక్షలు డబ్బును తీసుకున్నట్లు బాధితుడు తెలిపాడని ఎస్సై చెప్పారు. తిరిగి అతన్ని మరల జాతీయ రహదారి వద్ద వదిలిపెట్టి వెళ్లిపోయినట్లు మహమ్మద్ రఫీ తెలియజేశారు. ఈ సంఘటన గురించి బాధితుడు మహమ్మద్ రఫీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వేగవంతంగా దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు.

# ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా మేకల బిజిలిబాబు



**బాపట్ల–నవభూమి:** ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా మేకల బిజిలిబాబును ఏకీగ్రవంగా ఎన్నికున్నారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్‌గా మేకల బిజిలి బాబు, కో కన్వీనర్లుగా డి. రాజారెడ్డి, తుమ్మల పూర్ణ చంద్రశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లాలో ఏఐవైఎఫ్ బలోపేతానికి కృషి చేయాలని యువజన హక్కుల సాధనకు యువతకు ఉద్యోగం ఉపాధి కల్పనకు పోరాటం చేయాలని సూచించారు. వీరికి సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్, ఏఐటీయూసీ నాయకులు మామిడిబత్తుల అశోక్ అభినందనలు తెలిపారు.

# నేడు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం ప్రారంభోత్సవం

**అద్దంకి, అక్టోబర్ 20 ( నవభూమి )** అద్దంకి మండలం చిన్న కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శ్రీనివాస్ నగర్ వద్ద నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమం లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సతీమణి ఝాన్సీ పాల్గొంటారని పార్టీ కార్యాలయ వ్యక్తిగత సిబ్బంది తెలియజేశారు. కావున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# మన హక్కులు కాపాడుకోవడానికి ఆదివాసులందరూ భవిష్యత్తులో పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉండాలి

## గిరిజన సంఘ నాయకులు సోయం చిన్నబాబు , కారం సత్తిబాబు,కొండరెడ్ల సంఘ అధ్యక్షులు కనకా రెడ్డి



**విఆర్ పురం నవభూమి న్యూస్** :వి ఆర్ పురం మండలం పెద్దమటపల్లి, జీడిగుప్ప గ్రామంలో చదువుకున్న యువత యువకులకు, గ్రామస్తులకు జీవో నెంబర్ 3 అవగాహన కల్పించడం జరిగింది. జనరల్ బాడీ సమావేశంలో గిరిజన సంఘ నాయకులు సోయం.చిన్నబాబు, కారం. సత్తిబాబు,కొండ రెడ్ల సంఘం అధ్యక్షులు కనకా రెడ్డి మాట్లాడుతూ మన హక్కులు, మనం కాపాడుకోవడానికి కచ్చితంగా భవిష్యత్తు పోరాటాలు చేయాలని తెలిపారు. జీవో నెంబర్ 3 చట్టాన్ని కొనసాగించాలని, గిరిజన హక్కులు 1/70 యాక్ట్ , పిసా చట్టం అమలు పరచాలని, పోడు భూములు పట్టాలు ఇవ్వాలని , గిరిజనుల హక్కులను కోల్పోతున్నామని , తక్షణమే ప్రభుత్వం సత్వరమే అమలుపరిచేలా చూడాలని డిమాండ్ చేశారు. ఆదివాసులను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మన హక్కులను అనగ తొక్కాలని చూస్తున్నారని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగులుగా ఉన్న గిరిజనులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఎన్నికల్లో గిరిజనులకు ఇచ్చిన వంటి అన్ని హామీలను తక్షణమే అమలపర్చాలని వారు అన్నారు. పెద్ద మట్టపల్లి , జీడుగుప్ప గ్రామాలలో ఆదివారం గ్రామ కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎప్పుడు ఎక్కడ పిలుపునిచ్చిన చదువుకున్న యువత యువకులతో పాటు గ్రామ ప్రజానీకం కూడా పోరాటంలో పాల్గొనటానికి సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు.

# యువతి బ్రెయిన్ డెడ్‌పై అనుమానాలు

**తెనాలి–నవభూమి:** యువతిని కారులో ఎక్కించుకుని వెళ్లిన రౌడీషీటర్, గంటల వ్యవధిలోనే అపస్మారక స్థితిలో ఆమెను వైద్యశాలలో చేర్చి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి పరారైన ఘటన గుంటూరు జిల్లా తెనాలిలో కలకలం రేపింది.సత్వరం స్పందించిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. తెనాలి రెండో పట్టణ పోలీసులు, బాధిత యువతి కుటుంబ సభ్యులు కథనం ప్రకారం… తెనాలి ఐతానగర్‌కు చెందిన మదిర సహానా (25) పట్టణంలోని ఒక స్పీచ్ అండ్ హియరింగ్ థెరపీ కేంద్రంలో రిసెప్షనిస్టుగా పనిచేస్తున్నారు. రోజూ మాదిరిగానే శనివారం సాయంత్రం ఆమె ఇంటి వద్ద నుంచి తాను పనిచేసే చోటికి బయల్దేరారు. రాత్రి 7 గంటల సమయంలో నవీన్ అనే యువకుడు సహానా ఫోన్ నుంచి ఆమె తల్లికి ఫోన్ చేసి మీ అమ్మాయి కళ్లు తిరిగి పడిపోతే ప్రైవేటు వైద్యశాలలో చేర్చానని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆ వైద్యశాలకు వెళ్లారు. వారు వచ్చిన తరవాత నవీన్ అక్కడి నుంచి పరారయ్యాడు.

**నవీన్‌పై రౌడీషీట్..**కొల్లిపర మండలం వల్లభాపురానికి చెందిన నవీన్ 2016లో జరిగిన హత్య కేసులో నిందితుల్లో ఒకడు. దానితో అతనిపై రౌడీషీట్ నమోదై ఉంది. కోడి మాంస విక్రయ దుకాణం నడుపుతున్నాడు. సహానా నివాసం ఉంటున్న ప్రాంతంలోనే నవీన్ బంధువులు ఉన్న క్రమంలో అక్కడకు వచ్చిపోతున్న సమయంలో ఇద్దరి మధ్య పరిచయం పెరిగింది. ఇరువురి సామాజిక వర్గాలు ఒకటే. శనివారం తన పుట్టిన రోజు వేడుక ఉందని ఆమెను పిలిచిన నవీన్ స్థానిక ప్రకాశంబజార్ నుంచి ఆమెను కారులో ఎక్కించుకుని బయల్దేరాడు. మార్గమధ్యలో తాను ఆకస్మికంగా బ్రేక్ వేయటంతో సహానా తల డ్యాష్ బోర్డుకు కొట్టుకుందని, దానితో అస్వస్థతకు గురైన ఆమెను తాను వైద్యశాలలో చేర్చినట్లు అతను పోలీసులకు చెప్పాడు.

# ఆదివాసీ మహిళలుపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేస్ వేసి అరెస్టు చెయ్యాలి

## ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు



**బుట్టాయిగూడెం నవభూమి న్యూస్ :** ఆదివాసీ మహిళలు పై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేస్ నమోదు చేసి అరెస్టు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు డిమాండ్ చేశారు.మండల అధ్యక్షులు రవ్వ బసవరాజు ఆధ్వర్యంలో బుట్టయిగూడెం గ్రామంలో ఆదివాసీ మహిళలు కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిర సన వ్యక్తం చేసారు .ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు మాట్లాడుతూ శనివారం రాత్రి పూట శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం ఎస్టీ మకివలస గ్రామంలోకి హరే రామ హరే కృష్ణ సభ్యులు చొరబడి ఆదివాసీ మహిళలు పట్ల విచక్షణ రహితంగా ప్రవర్తిస్తూ ,మహిళలు వస్త్రాలు ను చించివేస్తూ ,ప్రైవేట్ అవయవాలను తాకుతూ దాడి చెయ్యడం జరిగిందని ,ఈ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సంఘటను ప్రతి ఒక్క ప్రజాస్వామ్య వాదులు ఖండించి వారికి అండగ నిలవాలని పిలుపునిచ్చారు. వెంటనే ఉన్నత అధికారులు వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తెల్లం శ్రీనివాసరావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి కోవ దయ్యా, సహాయ కార్యదర్శి పుసం శ్రీను మరియు ఆదివాసీలు పాల్గొన్నారు.

# ప్రధాని మెచ్చిన సర్పంచి



**నరసరావుపేట–నవభూమి:** పెదకూరపాడు: నియోజకవర్గ కేంద్రం, మేజర్ పంచాయతీ పెదకూరపాడు సర్పంచి గుడిపూడి రాజు గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందడుగేస్తున్నారు.ఊరి బాగుకోసం సొంత నగదుతో పాటు పంచాయతీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. అదే ఆయన్ను ప్రధాని మోదీ మెచ్చుకునేలా, ఆయనతో సమావేశంలో పాల్గొనేలా చేసింది. స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి దశాబ్దం పూర్తయిన సందర్భంగా ఇటీవల దేశంలోని పలువురు సర్పంచులతో ప్రధాని సమావేశం ఏర్పాటు చేయించి సత్కరించారు. ఆ అరుదైన గౌరవం పెదకూరపాడు సర్పంచి గుడిపూడి రాజు దక్కింది.చెత్తనుంచి సంపద తయారీ, కాల్వల పూడికతీత, పంట పొలాలకు వెళ్లే డొంక రోడ్ల అభివృద్ధి, ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా చెరువుల తవ్వకం, చెరువుల పూడికలు తీయించడం, పైపులైన్ ద్వారా ఇంటింటికి మంచినీటిని ఉచితంగా అందించడం, అక్షరాస్యత, పరిశుభ్రత వంటివి సర్పంచి చేపట్టారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన కోసం మూడున్నరేళ్లుగా కృషి చేస్తున్న రాజు సేవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయి. స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి దశాబ్దం పూర్తయిన సందర్భంగా దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో మోదీ అమృత్, అమృత్ 2.0, నేషనల్ మిషన్ ఫర్ కీల్నల్ గంగా, గోబర్ధన్ స్కీమ్ స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛతలో ప్రధాని మోదీతో జరిగిన సమావేశంలో పాల్గొనే అవకాశం సర్పంచికి దక్కింది. రాష్ట్ర వ్యాప్తంగా 12 మంది సర్పంచులను సదస్సుకు పిలవగా అందులో పల్నాడు నుంచి పెదకూరపాడు సర్పంచి ఉన్నారు.

**అడ్వైజరీ కమిటీలో చోటు:** పల్నాడు జిల్లాస్థాయి మానిటరింగ్ అడ్వైజరీ కమిటీలో పెదకూరపాడు సర్పంచి గుడిపూడి రాజుకు చోటు దక్కింది. ఛైర్మన్‌గా కలెక్టర్, సభ్యులుగా ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్‌లతోపాటు పెదకూరపాడు సర్పంచి రాజు, సభ్యులుగా ఎంపిక చేశారు.

సంతోషంగా ఉంది..చిన్నప్పటి నుంచి స్థానిక, రైతు సమస్యలపై అవగాహన ఉంది. బీఏ పూర్తిచేసి ఉద్యోగం వైపు కాకుండా గ్రామాభివృద్ధికి అడుగులు వేశా. గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికతో పనిచేస్తున్నానన్నారు రాజు.